


ఫ్యాక్టరీ కయ్యిమని కూసింది. తుళ్ళిపడి లేచింది కమల. గుండెలు దడుక్ దడా మనసాగేయి. ఒక క్షణం వరకూ ఏం జరిగిందీ తెలియలేదు. ఓ నిమిషానికి నిద్రమత్తు వదిలింది. అప్పుడు స్థిమితపడింది. టక్కుటకా శబ్దం వస్తోంది. అటు టేబిలుమీదకి చూసింది. అలారం టైంపీసు, పది దాటుతోంది. ఇటు కిటికీలో నుండి చూసింది. చిక్కటి చీకటిలో ఫ్యాక్టరీ. అష్టమినాటి ఆకాశంలో మీద పొగ గొట్టంలో నుండి వస్తున్న పొగ దుష్ట దెయ్యపు విరబోసుకున్న జుత్తులా భయంకరంగా కనబడింది. పొగ గొట్టం దాని కుత్తుకలా పొడుగ్గా వుంది. చుట్టూ చీకటివున్నా ఫ్యాక్టరీ కాంపౌండు నిండా దీపపు కాంతులతో నిజానికి పంకంలో పద్మంలా వుంది. కాని కమల కళ్ళకది నిప్పుల సెగ మధ్య అప్పుల జీవితంలాగానే కనిపిస్తోంది.

ముఖం తిప్పుకుంది కమల.

ప్రక్క గదిలో అలికిడి. సద్దుమణిగింది. మెత్తగా తలుపు చప్పుడు. నెమ్మదిగా దూరమై పోతున్న అడుగుల సవ్వడి. మళ్ళీ కిటికీలోంచి కళ్ళు పొడుచుకు చూసింది. ఫ్యాక్టరీ లోంచి వచ్చే దీపాల కాంతి యిక్కడివరకూ రోడ్డు మీదికి వర్షపు జల్లులా పడుతోంది.... అందులో తడుస్తూ వడివడిగా వెళ్తున్న మురళి. అటు రోడ్డు నుండి యిటు మరో వైపు నుండీ తోటి కార్మికులు వస్తూ కలుస్తూ... ఫ్యాక్టరీ వైపు వెళ్తున్న మహా ప్రవాహంలా.... అంత నిప్పుల సెగా ప్రవాహపు వెల్లువకు చల్లగా చల్లారి పోయినట్టు ఊహ.

నవ్వుకుంది. నిద్ర దూరమైంది. ఆవలించింది. ఒళ్ళు విరుచుకుంది. ప్రక్కనే మంచం మీద అత్తయ్య హాయిగా అదమరిచి నిద్రపోతోంది. నెమ్మదిగా లేచింది. వీధి తలుపు గడియపెట్టి వచ్చి కూర్చోబోయింది. మళ్ళీ కయ్యిమంది ఫ్యాక్టరీ. మళ్ళీ తుళ్ళిపడింది కమల.

ఇలా రోజు కెన్నిసార్లు? దినదిన గండంలా, క్షణం క్షణం భయంగా, బతుకు శాశ్వతంగా యిలానే సాగాలా? "అమ్మో" గుండెల మీద చెయ్యి వేసుకుంది. ఏమిటో చెప్పలేని బాధతో జ్వరం వచ్చినదానిలా ముణగతీసుకు పడుకుంది. వెంటనే బావ మాటలు జ్ఞాపకానికి వస్తూ భయాల్ని, బాధల్నీ దూరం చేస్తున్నాయి.

మొన్న రైలు దిగింది కమల. అదిగో అప్పటి నుండి ఫ్యాక్టరీ చేసే రొదకు అసహ్యం- బావ చూసే చూపులకు ఆరాటం. ఫ్యాక్టరీ పెట్టే కూతకు తుళ్ళిపాటు. బావ పిలిచే పిలుపుకు కలవరపాటు. అటుప్రక్క భయం. ఇటు వైపు అభిమానం. వీటి మధ్య కమల ఊగిసలాట.

ఈ నేపథ్యంలో తనలోకి తను చూసుకుంది కమల.

పదో తరగతి పరీక్ష లయిపోయేయి. శ్రమకు ఫలితం తెలిసేవరకూ విశ్రాంతి. రిలీఫ్‌గా ఎక్కడికైనా వెళ్ళాలి. నాన్నగారు ఎప్పుడూ ఎక్కడికీ పంపరు. కాని ఈసారి మేనత్తగారి వూరు వెళ్ళమన్నారు. ఎందుకో కారణం వూహించింది.

మేనత్త కొడుకు మురళిబావ. నాన్నగారికి ముద్దుల మురళి. సుగుణాల రాశి. చదువు తక్కువే. అయితేనేం పెళ్ళాన్ని అందలా లెక్కించలేక పోయినా ఆదరంగా చూసుకో గలడు. కమలకి అత్తగారి పోరు వుండదు. స్వయాన మేనత్త కాబట్టి, కట్నాల కష్టం వుండదు. పెట్టుపోతల కట్టడు లుండవు. ఆడపడుచుల ఆరళ్ళుండవు.... యివీ అప్పుడప్పుడూ అమ్మా నాన్నల సంభాషణల్లో వినిపించిన ధ్వని.

వాళ్ళ దృష్టిలో పదో తరగతి చదివిన తను చిన్నపిల్ల. ఏవీ తెలియదు. తెలియవచ్చు, తెలియక పోవచ్చు. ఇష్టా యిష్టా లుండవా?

కనీసం బి. ఏ. వరకైనా చదవాలనుంది తనకి. ఈకాలంలో అదో పెద్ద చదువా? అదేమైనా ఖర్చుతో కూడినపనా? పక్కింటమ్మాయి రోజా కాలేజీకి వెళ్ళివస్తూంటే, పెళ్ళికావలసిన పిల్లని ఎలా పంపుతున్నారో అంటూ ఆశ్చర్యంగా చూస్తారు అమ్మా నాన్నలు!

పోనీ వాళ్ళ అభిప్రాయాన్ని ఎందుకు కొట్టిపారేయాలి? సరిపెట్టుకుంటుంది. అయిదేళ్ళ చదువు కాబట్టి, చదివాక అంతకన్న ఎక్కువ చదువు కట్నాలతో వరుణ్ణి వెదకాల్సిన రూలు మన సంఘంలో వుందికాబట్టి.....

కాని పెళ్ళి నూరేళ్ళబ్రతుకుకదా. ఎన్ని కోరికలు.... ఎన్నెన్ని కలలు.... మరెన్ని ఊహలు వుంటాయి! పదిగంటలకల్లా వంటా వార్పూచేసేసి, భర్తని ఆఫీసుకుపంపేసి, ఇంటిని తీర్చిదిద్దుకోవాలనీ.... అయిదుగంటల కతను తిరిగివచ్చేవేళకు కళ్ళల్లో వత్తులువేసుకుని వేచివుండాలనీ.... వచ్చేక కబుర్లు చెప్పుకుంటూ కాఫీ త్రాగి... ఆ పైన చెట్టాపట్టాలేసుకుని సినిమాకో, షికారుకో వెళ్ళాలనీ.... రాత్రి కబుర్ల తర్వాత.... అబ్బ! ఎన్ని మధురోహలున్నాయి తనకి!

ఊహల్లో ఊగడం తప్పా? కమ్మని కలలుకనడం నేరమా?

కాని.... ఇదేమిటి?

ఓ వేళాపాళాలేని జీవితం మురళిది. ఓ వారం రాత్రి పదిగంటలకు వెళ్తాడు. మరో వారం తెల్లారుతూనే వెళ్ళిపోతాడు. నిన్నటికి నిన్న రోజా రోజంతా ఓటీ అంటూ కంటి చూపే కరవైపోయింది.

సరే సర్దుకుందాం....

కట్టుకున్నవాడు నీటుగా, శుభ్రంగా డ్రస్ చేసుకుని తిరిగితే చూడాలని కోరుకోవడం కూడా గొంతెమ్మ కోరికేనా? గ్రీజు మరకలతో, ఖాకీ దుస్తుల్లో నిత్యం కనిపించే మురళి గుండెల మీదికి చేరాలంటే ఎంత అసహ్యంగా వుంటుంది?

పోనీ... అదీ అలా పక్కకి నెట్టేద్దాం....

వచ్చి మూడురోజులు కాలేదు. నిన్న తను చూసిన దృశ్యమేమిటి? ఓ కార్మికుడి కాలు ప్రమాదవశాత్తూ పచ్చడైపోయింది. ఫ్యాక్టరీ నుండి హాస్పిటలుకు యింటి ముందు నుండి తరలించుకు వెళ్తూంటే చూసింది. ఎక్కడ చూసిందీ? అబ్బ... చూడలేక పోయింది. తలుచుకుంటే యిప్పుడు కూడా గుండె జలదరించిపోతోంది. ఒళ్ళు నీరైపోతోంది. ఆ స్థానంలో మురళి నెలా వూహించుకోవడం?

**మీ జి. కె. ఎంత? 4కి జవాబులు**

(1) విజితారోహన విజముని (2) చివరలో చూడండి (3) చైనా (4) ఛామో లంగ్మా (5) డిశంబర్ 7 (6) రాజ్‌కమల్ (7) శాలీరైడ్ (8) నేక్‌చంద్ (9) జహీరుద్దీన్ మహమ్మద్ (10) అలెక్సి. ఎ. లియొనెవ్. ఇతను మార్చి.18 వ తేదీన 1965 సం.లో వోస్కోడ్ నుండి బయటకు వచ్చి రోదసీలో నడిచాడు.

(2) వీరు నలుగురు ప్రపంచ రికార్డు సృష్టించి గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్సులో కెక్కారు. లతా మంగేష్కర్ : 1948 నుండి 1987 వరకు సుమారు 30 వేల పాటలకు పైగా పాడింది. మురార్జీ దేశాయి : అత్యంత పెద్ద వయస్సులో ఎన్నికయిన ప్రధాని, 1977 మార్చిలో ఎన్నికయినప్పుడు అతని వయస్సు 81 సంవత్సరాలు. రామ్‌విలాస్ పాశ్వన్ : అత్యధిక మెజారిటీతో గెలిచిన అభ్యర్థి. ఇతనికి 1977 లో హాజీపూర్ (బీహార్) నుండి జనతా అభ్యర్థిగా 4,24,545 ఓట్ల తేడాతో గెలిచారు. గవాస్కర్ : అతని రికార్డులు అందరికీ సుపరిచితమే.



# నా కళ్ళతో చూడు

అమ్మో!

మరింక ఆలోచించలేకపోయింది కమల. ఒళ్ళంతా గజగజవణుకు ప్రారంభమైంది. మురళి పేరు తల చాలంటే కళ్ళలో, కలలో చీకట్లు చిమ్ముతున్నాయి.

అత్తయ్య "ఊ" అంటూ గట్టిగా మూలిగి అటునుండిటు తిరిగింది. కమల భయంకొద్దిగా తగ్గినట్టనిపించింది. చూరుపట్టుకు వేళ్ళాడుతూన్న కమల చూపులు కిందికి దిగేయి.

"ఏమ్మా... నిద్ర పట్టలేదా?" అంది అత్తయ్య.

"ఊఁ" అంది. "ఉఊఁ" అని మళ్ళీ అంది. "మరే... బావేమో డ్యూటీకెళ్ళేడూ... తలుపు గడియ పెట్టివచ్చేను" అని అంది.

అర్థవంతంగానవ్వింది అత్తయ్య.

మర్నాడు మురళికి ఆఫ్.

ఉదయం టిఫినయ్యింది. మురళి పేపరు చూస్తున్నాడు. మూడు రోజాలుగా కమల మనసులో వేసుకుంటున్న బేరీజు ఎటూ తేల్చలేదు. కాని మొగ్గ తేల్చవలసిన వాడు మురళి బావే. అందుచేతనే అతని ముందుకొచ్చింది కమల.

"ఏం కమలా... ఈ రోజు మా ఫ్యాక్టరీ చూపిస్తాను. వస్తావా?" అన్నాడు మురళి ఆప్యాయంగా.

అంతవరకూ పడుతూన్న సంఘర్షణ ఆ మాటతో ఉక్రోషంగా మారింది.

"ఆ! అదేం అజంతా గుహలా? తాజ్‌మహలా?" అంది వాడిగా, వేడిగా, వేగంగా.

కమల ముఖంలోకి చూస్తూ నవ్వేడు మురళి. చురచురచూస్తూ వుడుక్కుంది కమల. వెంటనే నవ్వాపేసేడు.

"అంతకన్న ఎక్కువే. ఎంచేతనంటే అవి కళ్ళకి విందులుచేస్తాయేమోగాని జీవితాలకికాదు. కాకపోతే వాటికున్న గ్లామరు మా ఫ్యాక్టరీకి లేదు" అన్నాడు.

"మరేం వెనకేసుకురావాలికదా" అంది వెటకారంగా యిందాకటి మురళి నవ్వు జ్ఞాపకానికివచ్చి.

"వెనకేసుకోవడమేం.... ముందేవేసుకోవాలి. లేకపోతే దేశానికెంత నష్టం.... ఆలోచించు....."

ఏదో మెదడులో వెలిగినట్టనిపించింది కమలకు. తన ఉక్రోషంలో గమనించనేలేదు. అతనిమాటల్లో ఏదో తెలియని అర్థం స్ఫురిస్తోంది. అందుచేత తన ఉడుకుమోతుతనానికి స్వస్తి చెప్పింది.

"అదికాదు బావా.... ఎల్లకాలమూ యిలా ఖాకీబట్టల్తో గ్రీజు మరకల్తోనే వుండిపోదామనా?" అనడిగింది.

మురళికికూడా కమల ఆంతర్యం అప్పుడే స్పష్టపడింది. కళ్ళు విప్పార్చుకు చూసేడు. చూస్తూనే "అంటే నీ ఉద్దేశ్యం?" అన్నాడు.

కార్మికుల జీవితాలు ఎంతటి మురికికూపాల్లో, ఎంత ప్రమాదభరితాల్లో నాకు తెలియదనుకున్నావా? అనారోగ్యాల్తోనూ, దురలవాట్లతోనూ కార్మికులు అవస్థలపాలుకావడం తెలియదనుకున్నావా? సమ్మెల్తోనూ, లాకౌట్లతోనూ ఎన్ని యిబ్బందుల్లో కూరుకుపోతుంటారో తెలియదనుకున్నావా?" అంటూ ఒక్కక్షణం ఆగింది కమల.

"బావా..... మనిద్దరికీ పెళ్ళిచేయాలని అటూయిటూ అంతా అనుకుంటున్నారు. వ్యక్తిగతంగా నువ్వంటే నాకూ యిష్టమే. కాని బావా ఈ నీ కార్మికుడి జీవితాన్ని నేను యిష్టపడలేకపోతున్నాను. పైగా భయపడుతున్నాను" అంది. అని భారంగా తలదించుకుంది కమల.

ఆశ్చర్యంగా చూసేడు మురళి.


"కమలా" అని మంద్రంగా పిల్చేడు. "ఇంతవరకూ నువ్వు చిన్నపిల్లవేనని అందరితోపాటు నేనూ అనుకున్నాను. నీలో యిన్ని ఆలోచనలుంటాయని గ్రహించలేదు. చాలా సంతోషంగావుందిప్పుడు.

# నలభీమపాకం

నలభీమపాకం

మీ పత్రిక పుణ్యమా! అని నేను అర్జంటుగా గరిటె పట్టుకోవాల్సి వచ్చింది. ఎందుకంటే మా ఆవిడ మీ ప్రకటన చూసిన దగ్గర నుండి ఓ మంచి వంట చేసి 'నల భీమ పాకం' పేరు నిలబెట్టాలని పట్టుబట్టింది. దాంతో తప్పేదేముంది. అష్టకష్టాలు పడి ఈ క్రింది వంటకం తయారు చేసాను. రుచి చూసి చెప్పండి!






## నేను ఎన్నుకున్న వస్తువులు

టమాటాలు పావు కిలో, మూడు కోడిగ్రుడ్లు, 2 పెద్ద సైజు ఉల్లిపాయలు, 4 పచ్చి మిరపకాయలు, మసాలాకు అవసరమైన లవంగాలు, దాల్చిన చెక్క, గసగసాలు, చిన్న అల్లం ముక్క, కొబ్బరి ముక్క, కొత్తిమీర, తగినంత ఉప్పు, కారం, నూనె.

## నేను ఎలా చేసానంటే...

ముందుగా టమాటాలు, ఉల్లిపాయలు, పచ్చి మిరపకాయలు ముక్కలుగా కోసి ప్రక్కన పెట్టాను. తరువాత లవంగాలు, చెక్క, గసగసాలు, అల్లం, కొబ్బరి వగైరా మెత్తగా నూరి మసాల ముద్దను ప్రక్కకు తీసి పెట్టుకున్నాను. ఇక ఇప్పుడు వెడల్పాటి బాణలిలో తగినంత నూనె పోసి పొయ్యి మిద పెట్టి, కోసి సిద్ధంగా వుంచుకున్న ఉల్లిపాయ, టమాటా, పచ్చి మిరపకాయ ముక్కలు వేసి బాగా వేయించాను. తగినంత ఉప్పు, కారం వేసి, అటు ఇటు కలిపి ఓ పెద్ద గ్లాసు మంచినీళ్ళు పోసాను. టమాటా సూప్ ఉడుకుతున్నప్పుడు ఒక్కొక్క కోడి గ్రుడ్డు తీసుకొని చిన్న కన్నం పెట్టి ముందు తెల్ల సొన, అంతా పడేటట్లు అటు తర్వాత పచ్చసొన పడేటట్లు బాణలిలోని టమాట సూప్‌లో మూడు గ్రుడ్లు కొట్టి మూడు ప్రక్కలగా పోసాను. ఆ సూప్‌లో గ్రుడ్ల సొన ఉడికి మూడు గిన్నెల (కప్స్) మాదిరిగా తయారు అయ్యి పులుసు కూడ చిక్కబడి దగ్గరగా అయింది అప్పుడు పొయ్యి మీద నుంచి దించేస్తూ, కొత్తిమీర చల్లాను. భలే మజాగా వుంది మా శ్రీమతి రుచి చూసి అదిరిపోయింది మీ శ్రీవారి చేత కూడ చేయించుకొని రుచి చూడండి. ఇది భోజనంలోకే కాదు చపాతీలో తినటానికి కూడ చాల రుచిగా వుంటుంది.

టి. కమలాకర ప్రసాద్
విశాఖపట్నం

పోతే నీ ఆలోచనా ధోరణికూడా నీ వయసుకీ, నీ అనుభవానికీ తగ్గట్టుగానేవుంది. నీ భ్రమలు తొలగించాల్సిన బాధ్యత నా మీ దుంద. నీ అభిప్రాయాలు తప్పనీ, నీ భయం ఉత్త భ్రమనీ తెలియాలంటే నా కళ్ళతో చూడు" అంటూ దీర్ఘంగా కమలకళ్ళలోకి చూసేడు మురళి.

"ఫ్యాక్టరీలు కళాఖండాలూ, దేవాలయాలూ కాదు. దేశ ప్రగతికి పట్టుకొమ్మలు. రేపటి మనిషి గుండెలో ఆశాజ్యోతులు. ఓ మొక్కవేసి, రోజూ నీళ్ళుపోసి, పెంచి పోషించిన ఆ మొక్కకు పువ్వు పూస్తే, కాయకాస్తే నీలో కలిగే భావావేశాన్ని నువ్వు మాటల్లో వ్యక్తపరచగలవా? రకరకాల వస్తువులను ఉత్పత్తి చేసే కార్మికుడిలోని సంతృప్తి అంతకంటే ఎక్కువే. ఇక ఆటల్లోనూ పోటీల్లోనూ కాలు విరుగుతుంది. చెయ్యి నొప్పిచేస్తుంది. అంతమాత్రాన అవి ప్రమాదకరమైనవని వాటికి స్వస్తిచెప్పేసి నీ ఆనందానికి ఆనకట్టలేస్తావా? ప్రమాదాలు పొంచివున్నప్పటికీ కార్మికుడి జీవితం సంతృప్తి, ఆనందాలనేకాదు జీవికను కల్పిస్తుంది."

అలా వింటూ మురళికేసి చూస్తూ వుండిపోయింది కమల.

"క్రమశిక్షణగల సైనికులకు దీటైనదీ, మాపు ఓర్పేదీ మా ఈ ఖాకీ యూనిఫాం. ఇక వ్యసనాలంటావా..... ఆ రోజులు వెళ్ళిపోయేయి. చాలీచాలని జీతాలూ సర్వీసు కండిషన్లూ మూలంగా శ్రమనిమరిచేందుకు త్రాగుడుకు బానిసలయ్యేవారు. ఇప్పటి పరిస్థితుల్లోకూడా కార్మికుల్లో నీకు వ్యసనపరులు కనిపిస్తే యితరవర్గాల్లోలాగానే వాళ్ళు బలహీనతలకు లోబడినవాళ్ళన్నమాట. అంతేకాని నువ్వూహించేదుర్భరపరిస్థితులుకావు. ఎంచేతనంటే సమ్మెలూ, లాకౌట్లవరకూ వెళ్తే, తెగేవరకూ లాగితే దేశానికీ తమకీ ఎంతనష్టమో యిటు కార్మికవర్గమూ అటు యాజమాన్యమూ కూడా గుర్తించాయి. ఉత్పత్తిశక్తి తెలిసిన కార్మికవర్గం న్యాయమైన కోర్కెలే డిమాండుచేస్తోంది. మరంచేతనటువంటి కోర్కెలు వెంటనే ఆమోదిస్తోంది యాజమాన్యం. ప్రమాదాలు అశ్రద్ధకి ఫలితాలు.... వాటి నివారణకు ఎన్నోప్రయత్నాలు జరుగుతున్నాయికూడా."

మౌనంగా వుండిపోయింది కమల. కొంచెం బాధపడ్డాడు మురళి. "కమలా.... యింకా ఊహల్లోనే తేలూతే పైన కనపడే కార్మికుడినే చూస్తున్నావా ఈ మురళిలో..... ఇంకా నీ అభిప్రాయం మారకపోతే నేనేం చెప్పలేను..... నువ్వుకూడా మా ప్యాక్టరీలో చేరి మాతో పనిచేస్తేగాని నీ అభిప్రాయాలు తప్పని గుర్తించలేవు" అన్నాడు నిరాశతో చివరగా

చివ్వున తలెత్తింది కమల. ఆ కళ్ళలో అమలమైన తళతళలు.

"మీ ఫ్యాక్టరీలో నాకు తగిన ఉద్యోగం వస్తుందటావా బావా.... నా అభిప్రాయాలు తప్పని తెలుసుకోవడానికి కాదు. కార్మికుల జీవితాలను అసహ్యించుకుంటూ, భయపడుతూ దూరంగా వుండేకంటే నాకు చేతనైన సహాయం చేసేందుకు" అంది.

ఆనందంతో పొంగిపోయేడు మురళి. "నిజంగా అందుకేనా.... లేకపోతే ఈ మురళిబావని యిరవై నాలుగ్గంటలూ నీ కళ్ళచూపుల్లో బంధించేందుకా!" అన్నాడు కొంటెగా.

గట్టిగా ఫ్యాక్టరీ సైరన్ మోగింది. అయితే ఈసారి ఎప్పటిలా అది కయ్యిమన్నట్టు విన్పించి తుళ్ళి పడలేదు కమల. పెళ్ళి ఏర్పాట్లకు సై అన్నట్లుగా విన్పించి సిగు పడింది.

●